# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





దిక్కులకెగదన్ను తేజమ్ము కలుగ
రాళ్ల తేనియలూరు రాగాలు సాగ
సంకల్ప శిఖరాన సంక్రాంతి మోగ
తెలుగునేలన మెరిసె భానోదయ రేఖ

ఇది కదా తెలుగుదనం. ఇదే కదా సంప్రదాయం.
రాక్షస పీడన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన తరుణం.
చేయి చేయి కలుపుదాం. కర్తవ్య నిర్వహణకు కార్యోన్ముఖులై
కదులుదాం. రా.. కదలి రా.

ఆదివారం 14 జనవరి 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

తెలుగువారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు. [illegible] - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

రాష్ట్ర ప్రజలకు అచ్చెన్నాయుడు, లోకేష్, బాలకృష్ణ సంక్రాంతి శుభాకాంక్షలు 2

యావజ్జీవ కారాగార శిక్ష పడేది జగన్‌రెడ్డికే: వర్ల 4

సంక్రాంతి సంబరాల్లో జూదాన్ని అడ్డుకోవాలి: పెళ్లి మాణిక్యరావు 4

# ఇక సమరమే!

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ సుదీర్ఘ భేటీ • మరో 6 హామీలపై ఏకాభిప్రాయం

### తిరుపతి వేదికగా నెలాఖరులో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల 2

తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును జనసేనాని పవన్ కల్యాణ్, పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం రాత్రి ఉండవల్లి నివాసంలో భేటీ అయ్యారు. తమ ఇంటికి వచ్చిన అతిథులకు చంద్రబాబు, లోకేష్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఇప్పటికే టీడీపీ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు జనసేన ప్రతిపాదించిన మరో ఆరు హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచేందుకు ఇరుపార్టీల అధినేతలు ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు.







కౌంట్‌డౌన్ కామెంట్రీ



అంగన్‌వాడీ సమస్యలపై [illegible] - సజ్జల రామకృష్ణారెడ్డి

మంత్రిపెట్ట విద్యార్థుల ఆక్రోశమే వినపడదా..
జాలిలేని జగనన్నకు తప్పదింక శోకం!

ఇవ్వాళ్టింపనివ్వకుండ ఇంటికో ఇస్తారట..
జేబులో పెంచుకుని ఎన్నికలో కోస్తారట!

ఆయమ్మల బతుకుపైన సజ్జలకేం? సాయమూతి
చేతల్లో చూపమంటే వివరాలేం ఇంగనూనేరో?

ఎల్లప్పుడూ నీడలలో నియంతలాంటి తలపొగరు
ఆయమ్మల మాటలలో అర్థమవుతే వదురువాళ్లు!

- [illegible]

కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు

## బెదిరింపులా, సిగ్గుచేటు: లోకేష్

3

అంగన్‌వాడీ ఉద్యోగులకు

## నాదీ భరోసా!

సజ్జల తీరుపై మండిపడ్డ లోకేష్ 2

# మంత్రి కారుమూరి.. మహా ముదురు!



- అయన దారి.. చీకటిదారి
- వర్కర్ నుంచి వ్యవస్థను శాసించేస్థాయికి..
- రైసు, ఇసుక, టీడీఆర్ బాండ్లు.. సర్వం దోపిడీ
- మండలానికో వైసీపీ బ్రోకర్‌తో భారీగా వసూళ్లు
- తణుకు సెగ్మెంట్లో అంతులేని దందాలు
- పొరుగు రాష్ట్రాల్లో వందల కోట్ల ఆస్తులు

6

మేరీమాత మహోత్సవంలో పాల్గొన్న లోకేష్

- బీసీ నేత నాగేశ్వరరావుతో యువనేత భేటీ 2
- మంగళగిరి అభివృద్ధికి సహకారం కోరిన లోకేష్



కృష్ణాజిల్లా ప్రజలనూ

## వంచించిన జగన్మోసపురెడ్డి!

- ట్రిపుల్ ఐటీలో మౌలిక సదుపాయాల కల్పన హామీ ఏమైంది?
- డెల్టా షుగర్ తెరిపిస్తామని చెప్పి మాటతప్పి మడమతిప్పారు
- జగన్ రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 14

3

చైతన్యరథం

# అక్కసంతా.. తిరిగి అధికారం దక్కదనే!

[illegible]

# కందుకూరు అభివృద్ధి కోసం కలిసి రండి

- జగన్ చేతుల్లో ఆంధ్రాకు కోలుకోలేని దెబ్బ
- రాష్ట్రం అప్పుల్లో... ప్రజలు చీకట్లో...
- రాష్ట్రాన్ని బాగు చేసుకునే బాధ్యత మన చేతుల్లోనే...
- ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రొఫెషనల్స్ సమావేశం

[illegible]



[illegible]

**జగన్ రెడ్డి ఓ ఆర్థిక ఉగ్రవాది : దివి శివరాం**

[illegible]

**వైసీపీ తప్పుడు నిర్ణయాలను భోగిమంటల్లో తగలబెట్టండి : పొడపాటి తేజస్విని**

[illegible]



## టీడీపీలోకి వైసీపీ నుండి భారీ చేరికలు

- రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే టీడీపీలోకి వలసలు
- ముప్పరాజువారి పాలెం వైసీపీ సర్పంచ్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టీడీపీలో చేరిక

[illegible]

# ప్రపంచ అవినీతి చక్రవర్తి జగన్ పచ్చిఅబద్ధాలు!

[illegible]



గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు కాకి రాధాకృష్ణ

[illegible]

**చంద్రబాబు అవినీతి పరుడని మాట్లాడటం చూసి జనం ఛీ కొడుతున్నారు**

[illegible]

**చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించడం సాధ్యమా జగన్ రెడ్డి**

[illegible]

# వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది



- సీఎం ఒత్తిడితోనే చంద్రబాబుపై కేసు
- చంద్రబాబు మద్దతుగా 70 దేశాలలో ప్రదర్శనలు
- జగన్ రెడ్డికి యావజ్జీవ శిక్ష తప్పదు
- పక్క చూపులు చూస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

[illegible]

**అక్రమ కేసులు జగన్...**

[illegible]



## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించా !

- శ్రీవారి సేవలో పాల్గొన్న దేవినేని ఉమామహేశ్వరరావు



## కాకినాడకు చేరుకున్న చంద్రన్న కార్మిక చైతన్యయాత్ర

- వివిధ కార్మిక సంఘాలతో సమీక్షలు



## వైసీపీ వద్దు వర్ల కుమార్ రాజానే ముద్దు... అంటున్న పామర్రు వైసీపీ కార్యకర్తలు



- ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పలువురు టీడీపీలోకి చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన వర్ల కుమార్ రాజా

## రైతులకు సంక్రాంతి పండుగ లేకుండా చేసిన ఘనుడు జగన్‌రెడ్డి

- కృష్ణా జిల్లా తెలుగు రైతు గోపు సత్యనారాయణ



## ఎన్నికల తరువాత జగన్ జీవితాంతం జైలుకే..!

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు



## అంగన్‌వాడీల నిరసనకు సంఘీభావం తెలిపిన మాలేపాటి



## అయితాబత్తుల ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం



## ఎన్నికల తర్వాత వైసీపీ గల్లంతు..

# జగన్ జైలుకు పోవడం ఖాయం

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఎన్నికల తర్వాత వైసీపీ అడ్రెస్ గల్లంతు కావడం... జగన్ జైలుకు పోవడం ఖాయమన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. అది గమనించే, తీవ్ర స్థాయిలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతపై దృష్టి మళ్లించేందుకు జగన్ నానా అడ్డదార్లు తొక్కుతున్నా రని ఆయన ధ్వజమెత్తారు. తండ్రి అధికారంలో అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో వేలకోట్లు వెనకేసుకు న్న జగన్ అసలు రాజకీయాలు, ప్రజాసేవకే అనర్హుడన్నారు. ఆదివారం నుంచి తెలుగుదేశం పార్టీ ప్రారంభించనున్న పల్లె పిలుస్తోంది రా.. కదలి రా.. కార్యక్రమం సన్నాహాలపై సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై వైకాపా సర్కారు కక్షసాధింపు చర్యలు, అక్రమకేసులపై నిప్పులు చెరిగారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు జగన్ నిరంకుశ పాలనను జనం తరిమితరిమికొట్టే రోజు త్వర లోనే రానుందన్నారు. రూ. 43వేల కోట్ల రూపాయల దోపిడీపై సీబీఐ, ఈడీ 38 కేసులు పెడితే కనీసం కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న దొంగ జగన్ అని ఆయన ఎద్దేవా చేశారు. మరీ ముఖ్యంగా సీబీఐ కేసుల్లో వాయిదాలే ఊపిరిగా జగన్ రాజకీయజీవితం నడుస్తోందని, ఆ వాయిదాలు ఆగిపోయిన రోజే అతడి ఖేల్‌ఖతం అన్నారు ప్రత్తిపాటి. సీబీఐ కేసుల్లో ఇప్పటికే 3500 వరకు వాయిదాలు తీసుకున్నారని, ఇంకెంతకాలం దాక్కుంటారో చెప్పాలన్నారు. ఇదే కేసుల్లో జగన్ ఇప్పటికే 16 నెలల జైలు జీవితం గడిపిన విషయం మరిచిపోవద్దని హెచ్చరించారు. ఇదే సమయంలో 2004లో కేవలం 1.73 కోట్ల రూపాయలు కలిగిన జగన్ ఇప్పుడు 4లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో కూడా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వాస్తవాల్ని మరుగున పడేసేందుకు, బాబాయి వివేకా హత్యకేసులో తమ్ముడు అవినాష్ అరెస్ట్ విషయంపై చర్చ జరగకుండా చూసుకునేందుకే కావాలనే జగన్ తన జేబు సంస్థ సీఐడీ ద్వారా చంద్రబాబును వేధిస్తున్నారన్నారు ప్రత్తిపాటి. సీఐడీ తప్పుడు కేసుల పేరుచెప్పి పేటీఎం బ్యాచ్‌తో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి బెయిల్ రద్దు అయినా, కేసులు తేలినా జగన్ రెడ్డి జీవితకాలం జైల్లోనే గడపాల్సి వస్తుందని చురకలు వేశారు. జగన్ నిజంగా అవినీతి, అక్రమాలకు పాల్పడకుంటే, ఏ తప్పు చేయకపోతే కోర్టుకి హాజరై విచారణ ఎదుర్కోవడానికి ఎందుకు భయమని ప్రశ్నించారు. ఉన్నకేసులకు అదనంగా ఆ 5 ఏళ్లలో చేసిన అవినీతిపై తెలుగుదేశం ప్రభుత్వం రాగానే జగన్ కొత్త కేసులు కూడా ఎదుర్కోక తప్పదన్నారు. తెలుగుదేశం - జనసేన ప్రభుత్వంలో అభివృద్ధి - సంక్షేమంతో పాటు జగన్ హయాంలో జరిగిన అవినీతిపైనా కచ్చితంగా చర్యలు ఉంటాయని తెలిపారు ప్రత్తిపాటి.

## బూరుగుపూడిలో వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



**- తోట వెంకటేశ్వరరావు చేరిక టీడీపీకి మరింత బలం జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట (చైతన్యరథం):** కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్య క్షులు జ్యోతుల నవీన్ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. అనంతరం నెహ్రూ నవీన్ లను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకు న్నామని అన్నారు. ఒక్క అవకాశం అని తండ్రి లాగా పరిపాలి స్తాడని జగన్ రెడ్డికి అవకాశం ఇస్తే తండ్రి ముఖ్యమంత్రి గా మొట్టమొదటి సంతకం రైతుల ఉచిత విద్యుత్తుకు సంతకం పెడితే జగన్ ప్రజావేదిక కోల్పటానికి పెట్టాడని అక్కడ నుండి రాష్ట్ర విధ్వంసానికి నాంది పలికి అన్ని వర్గాల వారికి దూరం ఏడని ఈరోజు అందరూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ఎప్పుడు ఈ వైసీపీని ఇంటికి పంపుదామని ఎదురు చూస్తున్నారని అన్నారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీల్లో జోష్




**- అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్‌తో అదరగొడుతున్న క్రీడాకారులు**

**- ఐదవ రోజు 12 జట్ల మధ్య 6మ్యాచ్‌లు**

**మంగళగిరి (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత అధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 పోటీలు క్రీడాకారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్‌తో క్రీడాకారులు అదరగొడుతున్నారు. ఐదవ రోజైన శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. కె.బి.సి యూత్ వర్సెస్ మచ్చ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో కె.బి.సి యూత్ విజయం సాధించింది. రైజింగ్ స్టార్స్ వర్సెస్ గ్లాడియేటర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైజింగ్ స్టార్స్ జట్టు గెలుపొందింది. పార్క్ రోడ్ లెవెన్ వర్సెస్ పెరియార్(ఉండవల్లి) మధ్య జరిగిన మ్యాచ్‌లో పార్క్ రోడ్ లెవెన్, థీమ్స్ వర్సెస్ బాప్టిస్ట్ క్రికెట్ యూత్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బాప్టిస్ట్ క్రికెట్ యూత్ జట్టు, ఆంధ్ర బుల్లెట్స్(ఈమని) వర్సెస్ సీకే మార్నింగ్ క్రికెట్ ఫ్యామిలీ (మంగళగిరి టౌన్)ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర బుల్లెట్స్ జట్టు, రైడర్స్ లెవెన్ వర్సెస్ ఎన్టీఆర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైడర్స్ లెవెన్ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

# పెత్తందారి జగన్ రెడ్డికి శిక్ష తప్పదు!

- 4 లక్షల కోట్లు కొల్లగొట్టిన ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి
- సిఐడిని అడ్డం పెట్టుకొని బాబుపై కక్ష సాధింపు
- రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయం
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



**వినుకొండ (చైతన్యరథం):** తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడిన కేసులో 16 నెలలు జైలులో ఉన్న జగన్ లో ఏమాత్రం పెత్తందారి పోకడలు పోలేదని, ఈసారి బెయిల్ రద్దు అయితే జగన్ జీవితాంతం జైల్లోనే ఉంటాడని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ప్రజలను పాలించాల్సిన ముఖ్యమంత్రి పెత్తందారి పోకడతో నియంతగా వ్యవహరిస్తున్న తీరును ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలే సహించలేకపోతున్నారని అన్నారు. జగన్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని జీ.వీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. శనివారం పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2004లో కేవలం 1.73 కోట్లు ఆస్తి కలిగిన జగన్ రెడ్డి... 19 ఏళ్లలో నాలుగు లక్షల కోట్లకు ఎలా ఎగబాకాడో రాష్ట్ర ప్రజలకు తెలిసిపోయింది అన్నారు. ఆర్థిక నేరస్తుడైన జగన్ రెడ్డిపై 38 కేసులు నమోద య్యాయని, రూ.43 వేల కోట్ల దోపిడీపై సిబిఐ, ఈడి చార్జిషీట్ వేయడం జరిగిందన్నారు. ఆర్థిక నేరస్తుడైన జగన్ రెడ్డికి శిక్ష పడుతుందనే భయంతో 12 ఏళ్లలో 3500 వాయిదాలు తీసుకున్నా డని గుర్తు చేశారు. లక్షల కోట్లు దోచుకున్న ఆర్థిక నేరస్థుడు జగన్‌రెడ్డి ప్రజలను దారి మళ్లించేందుకు సిఐడిని అడ్డపెట్టుకొని మచ్చలేని చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నా రని అన్నారు. తన నీలి మీడియాతో దుష్ప్రచారం చేయిస్తూ శునాకానందం పొందుతున్నారని అన్నారు. 2004లో అప్పుల వల్ల హైదరాబా దులో ఉన్న ఇల్లు అమ్ము కునే దుస్థితిలో ఉన్న జగ న్‌రెడ్డి 19 ఏళ్లలో నాలుగు లక్షల కోట్ల సంపద కొల్లగొట్టారని అన్నారు. చంద్రబాబుపై అక్రమంగా కేసు బనాయించి 53 రోజులు జైల్లో నిర్బంధిస్తే ఆయన అభివృద్ధిపై యావత్తు దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని, ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల్లో ప్రజలు సంఘీభావం తెలిపి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపా రు. జలయజ్ఞం ధనయజ్ఞం నుండి ప్రజల దృష్టి మళ్లించేం దుకు జగన్ రెడ్డి తండ్రి పాలనలో చంద్రబాబుపై 14 సభా సంఘాలు, నాలుగు న్యాయ విచారణలు, మూడు మంత్రివర్గ ఉప సంఘాలు, ఒక సిఐడి విచారణ చేయించిన ఒక్కటి కూడా కోర్టులో నిలవ లేదని, అటువంటి అవినీతి మచ్చలేని నేత చంద్రబాబు నాయుడు అని సూచించారు. అరాచక జగన్ రెడ్డి పాలనలో చంద్రబాబుపై 13 అక్రమ కేసులు పెట్టిన అధారాలు చూపలేక కోర్టులో నిలవ లేదని వివరించారు. లక్షల కోట్ల రాష్ట్ర సంపదను దోచుకొని అరాచ క పాలనతో అన్ని వర్గాలను సర్వనాశనం చేసిన జగన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలు యావ జీవ శిక్ష వేయటం తప్పదని జీ.వీ హెచ్చరించారు.

## చంద్రబాబును సీఎం చేయాల్సిన బాధ్యత అందరిది

**- వల్లూరులో 2వ రోజు"బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ"**



**మండపేట (చైతన్యరథం):** 2024లో తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రతీఒక్కరు సహకరి ంచాలని, చంద్రబాబునాయుడుని ముఖ్య మంత్రిగా చేయాలని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామంలో 2వ రోజు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో శనివారం మండపేట నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణతో మరియు టీడీపీ, జనసేన శ్రేణులతో కలసి క్లస్టర్ 8లో యూనిట్ 32 లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి చంద్రబాబు నాయు డు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన తొలి ఏజెండా భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరుస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయటం జరుగు తుందన్నారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవిష్యత్తుకు గ్యారెంటీ లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడం తో పాటు రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ "బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో భాగస్వా మ్యులు కావాలంటే నమోదు చేయించుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రతిఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముప్పాళ్లలో సంక్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న కన్నా



**సత్తెనపల్లి (చైతన్యరథం):** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం మాదల గ్రామంలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన ముఖ్య అతిధిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల కార్యక్రమానికి విచ్చేసి వారు వేసిన ముగ్గులను తిలకించి వారికి బహుమతులు ఇవ్వడం మొదటి బహుమతి పోలిశెట్టి శిరీష రెండవ బహుమతి చెరుకూరి రాజేశ్వరి మూడో బహుమతి నట్టు రత్నకుమారి నాలుగో బహుమతి కందిమల్ల అచ్చులమ్మ ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వడం జరిగింది. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకి శాలువాతో సన్మానం చేసిన గ్రామ ప్రజలు నాయకులు మహిళలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రైస్ ఇచ్చి ప్రోత్సహించారని సంతోషం వ్యక్తం చేశారు.

## మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో

# 10 వేల మందికి చంద్రన్న సంక్రాంతి కానుక

- గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికి స్వయంగా సరుకులు అందజేత
- పోలీసుల ఆంక్షల నడుమ వినూత్నంగా కానుకల పంపిణీ
- పండుగ కానుకలు రద్దు చేసి పేదవాడి పొట్టగొడుతున్న జగన్
- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు (చైతన్యరథం):** పండగ పూట ప్రతి తెలుగింటి లోగిలి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు టీడీపీ ప్రభుత్వం చంద్రన్న కానుక పేరుతో సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పండుగ కానుకలు అందించేదని, వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పండుగ కానుకులు రద్దు చేసి పేదవాడి పొట్టగొట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు స్ఫూర్తితో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక పండుగలకు చంద్రన్న కానుకలతో పాటు అనేక సేవ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గుంటూరు నగరంలో సంక్రాంతి పండుగ కానుకులు అందించే కార్యక్రమ నిర్వహణకు సిద్ధమైయ్యారు. ఈ నేపథ్యంలో నగర పోలీసుల ఆంక్షలు విధిస్తూ ఈ కార్యక్రమ నిర్వహణకు అనుమతి నిరాకరించారు. ఇటీవల దసరా పండుగ సందర్భంలోనూ పేదలకు పండుగ కానుకలు అందించేందుకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని, ఈ సారి ఏలాగైన సంక్రాంతి కానుక అందించాలనే లక్ష్యంతో వినూత్నంగా తానే స్వయంగానే ఇంటింటికి వెళ్లి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించడం జరిగిందని మన్నవ మోహనకృష్ణ తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు సందర్శించి సుమారు 10 వేల మందికి పండుగ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... చంద్రన్న కానుక పేరుతో టీడీపీ హయాంలో ప్రతి పండుగకు నిత్యావసర సరుకులు అందించే వారని, జగన్ అధికారంలోకి వచ్చాక వాటిని రద్దు చేశాడని అన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో నియోజకవర్గంలోని పేదలకు కానుకలు అందించేందుకు పోలీసులు నిరాకరించడంతో తామే స్వయంగా ఇంటింటికి కానుకలు అందజేశామన్నారు. పేదలు పండుగ జరుపుకునేందుకు అందించే కానుకలు రద్దు చేసిన జగన్... పేదల పెన్నిధి ఎలా అవుతారు? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో పేదలు పండుగలకు దూరమయ్యే పరిస్థితి కల్పించారని, నిత్యావసరల ధరలతో పాటు... విపరీతమైన పన్నుల బాదుడుతో సామాన్యులు సైతం గగ్గోలు పెడుతున్నారని కాబట్టే తనవంతుగా సామాజిక బాధ్యతతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కానుకలు అందజేస్తున్నామని తెలిపారు. జగన్ చెబుతున్న నవరత్నాలు నవమోసాలయ్యాయని, రవ్వంత సంక్షేమం చేసి కొండంత ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో అమలు చేసిన అన్న క్యాంటీన్లు, నిరుదోగభృతి, రైతు రుణమాఫీ లాంటి 118కి పైగా సంక్షేమ పథకాల్ని జగన్ రెడ్డి రద్దు చేసి పేదలకు ద్రోహం చేశారని మన్నవ మోహన కృష్ణ ధ్వజమెత్తారు.

## నారా లోకేష్ ను కలిసిన వీ వైశ్య ప్రతినిధుల బృందం



- ఈనెల 26వ తేదిన విశాఖలో జరిగే బిజినెస్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా ఆహ్వానం

**విజయవాడ (చైతన్యరథం):** ఈ నెల 26వ తేదీన విశాఖపట్టణంలోని చెన్న కన్వెన్షన్‌లో వీ వైశ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రతిష్టాత్మకమైన బిజినెస్ సమ్మిట్‌కు చీఫ్ గెస్ట్‌గా నారా లోకేష్‌ను తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్ సారథ్యంలో వీ వైశ్య బృందం ఆహ్వానించింది. ఈ మేరకు శనివారం ఉండవల్లిలోని నారా లోకేష్ ను కలిసి బృందం సభ్యులు తాము చేపడుతున్న బిజినెస్ సమ్మిట్ కు తప్ప హాజరు కావాలని కోరారు. వీ వైశ్య సంస్థ ద్వారా నూతనంగా వ్యాపారం చేయాలనే ఔత్సాహికులకు అండగా నిలబడమే కాకుండా... వారి వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తోందని, తమ సంస్థ ఇప్పటికే ఏపీ, తెలంగాణ, తమిళనాడులో సేవలు అందిస్తుందని వీ వైశ్య సభ్యులు లోకేష్ కు వివరించారు. బిజినెస్ డెవలప్‌మెంట్, రిటైల్ సెక్టార్‌లో ఇన్నోవేషన్ సేవలు అందించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని తెలిపారు.

వీ వైశ్య ఆధ్వర్యంలో చేపడుతున్న సదస్సు విజయవంతం చేయాలని వీ వైశ్య మాజీ గ్లోబల్ ప్రెసిడెంట్ అనిల్ పడకంటి, ఏపీ రాష్ట్ర ప్రెసిడెంట్ మహేంద్ర, రాష్ట్ర కోర్ సభ్యులు తమ్మన రవి, రాష్ట్ర కోర్ సభ్యులు సంధ్య దేవి తదితరులు నారా లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## తాడికొండలో తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు ఖాయం



- బలపడుతున్న నియోజకవర్గ టీడీపీ గిరిజన విభాగ శ్రేణుల విశ్వాసం
- టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ

**గుంటూరు (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో తాడికొండ నుంచి తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు ఖాయమని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ వ్యాఖ్యానించారు. శనివారం తెనాలి శ్రావణ్ కుమార్‌ను టీడీపీ గిరిజన విభాగ ముఖ్య నాయకులు మార్యదపూర్వకంగా కలిశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2019లో అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ... దళితుల్ని, గిరిజనులను నమ్మించి నట్టేట ముంచిందన్నారు. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రాభివృద్ధి పూర్తిగా అటకెక్కిందని, నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిందన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు, దాడులకు తెగ బడుతూ రాష్ట్రం లో అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిని సర్వ నాశనం చేశారని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. గతంలో శ్రావణ్ కుమార్ హయాంలో నియోజకవర్గంలో గిరిజన తండాలు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2024 లో తాడికొండ నియోజకవర్గం నుంచి తెనాలి శ్రావణ్ కుమార్‌ని అఖండ మెజారిటీతో గెలిపించుకుని మంత్రిని చేసుకుంటామని టీడీపీ గిరిజన విభాగ శ్రేణులు ధీమావ్యక్తం చేశారు.

# సంక్రాంతి కానుక ఏది జగన్ రెడ్డి

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీడీపీ నేత మొహమ్మద్ నసీర్

**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ అధికారంలోకి ఉండి ఉంటే సంక్రాంతి పండుగ రోజు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందుకుని పేదలు, సామాన్య ప్రజలు సంతోషంగా పండుగ జరుపుకునే వారిని, పండుగ కానుకలు రద్దు చేసి జగన్ ప్రభుత్వం పేదవాడి పొట్టగొట్టిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ మండిపడ్డారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం 56వ డివిజన్ నెహ్రూనగర్ 2,3 లైన్లలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు ద్వారా అందించే లబ్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద, మధ్యతరగతి ప్రజలు పండుగలు కూడా సంతోషంగా చేసుకోలేని దుస్థితిలో నెట్టబడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్ డీజిల్, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలో పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని,



వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయవడం ఖయామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాలం ముకుంద రావు, గుడిపల్లి వాణి, నవీన్,బత్తిన శంకర్, యర్రగొపు నాగేశ్వరావు, యద్దాల రమేష్, శేషయ్య, ట్. రామకృష్ణ, గొడుగు శంకర్, అరవపల్లి శ్రీనివాస్, సావిత్రి, లోకేశ్వరి, కుమారి, సముద్రాల గణేష్, శేఖర్, రావణ్, మల్లికా, సుఫియా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి ఇదే చిట్ట చివరి సంక్రాంతి

- రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే సైకో పాలన పోవాలి... సైకిల్ పాలన రావాలి
- షేక్.అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి.శ్రీనివాసులు రెడ్డి

**నెల్లూరు (చైతన్యరథం):** తెలుగుయువత నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ముందస్తు భోగి మంటలు వేయడం జరిగింది. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో పాలన పోవాలని నినదిస్తూ జాబ్ కేలండర్ హామీ పత్రాలను, చీకటి జీవో లను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య, నగర అధ్యక్షులు మామిడాల.మధు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాజానాయుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్,తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు అమ్రుల్లా, నన్నే సాహెబ్, జలదంకి సుధాకర్, దర్శి హరికృష్ణ, నారా శ్రీనివాసులు, మాతంగి కృష్ణ, అంచురు.శ్రీనివాసులు, ఖజానా బ్రహ్మయ్య మరియు తెదేపా,



తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు షేక్.అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. 4ఏళ్ల 8 నెలల వైసీపీ పాలన లో యువత భవిష్యత్తు అంధకారం లోకి వెళ్ళింది. ప్రతీ ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తానని, ఉద్యోగాలు ఇస్తామని యువత ను జగన్మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారు.

2 లక్షల 43 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోంది. ఉద్యమించిన యువత పై అక్రమ కేసులు బనాయిస్తోంది, అరెస్టుల కు తెగబడుతోంది. 5 ఏళ్లలో ఒక్క డీఎస్సీ లేదు, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు. రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, పెట్టుబడులు ప్రభుత్వ అసమర్థత తో వైసీపీ నేతల తీరు తో వెనక్కి వెళ్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట యువత ను మభ్య పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నాణ్యత లేని ఆట వస్తువుల తో క్రీడా ప్రాంగణాలు, కనీస వసతులు చూపకుండా ఆర్భాటపు ప్రచారాలకు, వివాదాస్పద వ్యాఖ్యలకు కేంద్రం గా మార్చుతోంది.

రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. ఇష్టారీతిన పోలీసు ఆంక్షల పర్వం సాగుతోంది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ది చేకూర్చే చీకటి జీవో లు ఇష్టారీతిన జారీ అవుతున్నాయి.

జిల్లా లో దళితుల పై, సామాన్యుల పై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు, పోలీసులు వేధిస్తున్నారు, ప్రశ్నించే గొంతుకలను వైసీపీ ప్రభుత్వం అణచి వేస్తోంది.

రాష్ట్రాన్ని సైకో ముఖ్యమంత్రి పాలిస్తున్నారు. ప్రజా సమస్యలు పట్టని ఈ ముఖ్యమంత్రి ను గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది. భోగి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలు తమ ముంగిళ్ళ లో వేసే మంటల్లో జాబ్ కేలండర్ హామీ పత్రాలు, చీకటి జీవో కాపీ లను దగ్ధం చేసి సైకో పాలన కు చరమ గీతం పాడాలని పిలుపు ఇస్తున్నాం.

# బీసీల ద్రోహి..జగన్..!



- నిధుల్లేని కార్పోరేషన్లను ఏర్పాటు చేసి..నయవంచన
- ఎన్‌టిఆర్ ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో 10 శాతం కోత విధించిన మోసగాడు
- మార్చాల్సింది వైసిపి నాయకులను కాదు..సీఎం జగన్‌ను
- తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు
- రా..కదలి రా అన్న చంద్రబాబు పిలుపునకు బిసిలు ఉప్పెనలా కదలి రావాలి
- రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి

**రాజానగరం (చైతన్యరథం) :** బీసీలను దారుణంగా వంచించిన సిఎం జగన్‌కు బిసిలంతా ఏకతాటిపైకి వచ్చి తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో బూరుగుపూడిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'జయహో బిసి' కార్యక్రమంలో కుడుపూడి సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రానికి..ప్రజలకు సుపరిపాలన అందుతుం దని.. బిసిలకు తెలుగుదేశం పార్టీలోనే న్యాయం జరుగుతుందన్నారు. మహానేత స్వర్గీయ ఎన్‌టి రామారావు ఆనాడు బిసిలకు పెద్దపీట వేసి.. రాజకీయంగా 24 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే..చంద్రబాబు నాయుడు వీటిని 34 శాతం చేసారన్నారు.కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ ఆ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని..స్థానిక సంస్థల్లో 16,800 మందికి బిసిలకు అన్యాయం జరిగిందని సత్తిబాబు మండిపడ్డారు. బిసిలకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసారని విమర్శించారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన బిసిలకు న్యాయం చేస్తున్నామని 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన సిఎం జగన్..వాటికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా బిసిలను దారుణంగా వంచించారని ఆరోపించారు.సిఎం జగన్.. బీసీల పక్షపాతి కాదని..బీసీల ద్రోహి అని అభివర్ణించారు.ఎన్నికల్లో పోటీ చేయడానికి పనికిరారని ఒక నియోజకవర్గంలో ఉన్న వారిని మరో నియోజకవర్గంలోకి పంపుతున్నారని..ఇటువంటి తుగ్లక్ పనులు సిఎం జగన్ మాత్రమే చేయగలరని ఎద్దేవా చేసారు.అసలు మార్చవలసింది నాయకులను కాదని..సిఎం జగన్ అని వ్యాఖ్యానించారు.ఈ ఐదేళ్ల పాలనలో బిసిలకు వైసిపి ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. సీఎం జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే.. అందరికి న్యాయం చేసే చంద్రబాబు నాయుడు సారథ్యంలోని టీడీపీని గెలిపించాలని పిలుపు నిచ్చారు. రాజానగరం ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ " ఆ రోజు ఎన్‌టిఆర్ రండి కదలి రండి అంటే..బీసీలంతా ఉప్పెనలా కదిలి వచ్చారని..త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా బిసిలంతా..'రా కదలి రా'అంటున్న చంద్రబాబు పిలుపునందుకుని పెను ఉప్పెనలా తరలి రావాలని పేర్కొన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు అన్నారు.మనం పోటీ చేసేది అరాచక శక్తుల మీదేనన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ మర్చిపోకూడదన్నారు.

ప్రతీ నియోజకవర్గంలో బిసిలంతా టిడిపికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు పితాని శివరామకృష్ణ, నూర్ బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుభాన్,మజ్జి పద్మ, రాజానగరం మాజీ వైస్ ఎంపిపి వంతా మల్లిబాబు,నూనె వెంకన్న, ఏఎంసి మాజీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, నరసాపురం ఎంపిటిసి పీతా శ్రీనుబాబు తదితరులతో పాటు 200 బిసి నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డికి జన్మ జన్మకి యావజ్జీవ శిక్ష తప్పదు



- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులుఎమ్మెల్సీ బి.టి.నాయుడు వెల్లడి

**కర్నూలు (చైతన్యరథం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డిపై తీవ్ర నేరోపణలతో 38 కేసులు నమోదు అయి ఉన్నాయి. 43 వేల కోట్ల ధోపిడిపై సి.బి.ఐ.ఈ.డి. ఛార్జ్‌సీటు కూడా వేశాయి. కనుక సదరు కేసుల నుండి జగన్మోహన్రెడ్డి తప్పించుకునే అవకాశం లేదనీ, జగన్ తప్పించుకునే పరిస్థితే లేదనీ, జన్మజన్మకీ యావజ్జీవ శిక్ష వారికి తప్పదనీ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే బి.టి.నాయుడు వెల్లడించారు. ఈ రోజు ఆయన జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన జగన్మోహ న్రెడ్డి కేసులలో వాయిదాలకు హాజరు కాకుండా ఇప్పటికీ గడిచిన 12 సంవత్సరాల కాలంలో 3500 పర్యాయాలు తప్పించుకున్నారనీ, ఇది దేశంలోనే చరిత్రగా నిలిచిం దనీ, నేరం చేయకపోతే కోర్టుకు హాజరై తీర్పు పొందేవారనీ, నేరాలు చేసినందువల్లనే వారు ఇలా తప్పించుకు తిరుగుతున్నారనీ అన్నారు. దొంగే దొంగా.. దొంగా అన్నట్లు తాను ఆర్థిక నేరగాడైన జగన్ తన జేబు సంస్థగా మార్చుకున్నటువంటి సిఐడిని అడ్డంపెట్టుకొని చంద్రబాబుపై కక్షసాధింపు చర్యలకు, నీలి మీడియా దుష్ప్రచారాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అయితే జగన్ ఒత్తిడితో చంద్రబాబుపై కేసునమోదు చేసిన సిఐడి వారు వ్యక్తిగతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్లు సిఐడి ఎలాంటి ఆధారాలు కోర్టులకు చూపలేకపోయినందువల్లనే చంద్రబాబుకి బెయిల్ మంజూరు చేసిందనీ గుర్తుచేశారు. చంద్రబాబు, మిగిలిన టీడీపీ నాయకులపై వేసిన కేసుల్లో ఎలాంటి ఆధారాలు లేవు కాబట్టి చార్జిసీటు వేయలేకపోయిందన్నారు. జగన్రెడ్డిపై మోపబడిన కేసుల్లో ఒక ఏడాదిలోనే సిబిఐ, ఈడి చార్జిసీటు వేశాయి. అందుకే జగన్రెడ్డి 16 నెలలు జైలు జీవితం గడిపి, ప్రస్తుతం బెయిల్పై బయట ఉన్నారన్నారు. 2004లో కేవలం రూ.177 కోట్ల ఆస్తి ఉన్న జగన్ 19 ఏళ్లలో 4 లక్షల కోట్లకు ఎలా ఎగబాకారనీ ప్రశ్నించారు. ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎవ్వరూ లేరనీ, రాష్ట్రాన్ని నిలువు పోపిడి చేసి కోట్లు కొల్ల గొట్టారనీ, 16 లిస్టెడ్ కంపెనీలు, మరో 50 సూట్‌కేసు కంపెనీలు, వేలాది ఎకరాలు భూములు, 5 నగరాలలో అదిరిపోయే ప్యాలెస్లు అయనకు ఎలా వచ్చాయనీ సూటిగా ప్రశ్నించారు. జగన్‌రెడ్డి అవినీతిపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయించి 53 రోజులు జైలులో పెడితే దేశవ్యాప్తంగా చంద్రబాబు చేసిన అభివృద్ధిపై చర్చ జరిగింది. ఆందోళనా కార్యక్రమాలు 78 దేశాలలో జరిగాయి. కానీ జగన్ 16 నెలలు జైలులో ఉంటే ఎక్కడా చర్చజరిగిందిలేదు. ఆందోళను చేసిందీ లేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నా. జగన్ తండ్రి వై.యస్. రాజశేఖరరెడ్డి ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు గారిపై అవినీతి అంటూ 14 సభాసంఘాలను, 4, న్యాయ విచారణలు, 3 మంత్రి వర్గ ఉపసంగాలను వేసి సిఐడి విచారణ చేయించారు. ఒక్కటి కూడా కోర్టులో నిలువలేదు. ఎలాంటి రుజువులు చూపలేక వెళ్లకిలాపడ్డారు వై.యస్.ఆర్. అలాగే వారితల్లి విజయమ్మ చంద్రబాబుపై ఆరోపణలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లగా అక్కడ ఆమె వేసిన కేసు డస్టిన్ కేసుగా పరిగణించి కొట్టి వేశారనీ, మరోసారి ఇలాంటి కేసులు తీసుకొని రావద్దనీ సుప్రీం కోర్టు వారు హెచ్చరించారనీ, ఇక జగన్ 13 కేసులు అక్రమంగా పెట్టించి ఆధారాలు చూపలేకపోయారనీ తెలియజేశారు నీతివంతమైన పాలననందించిన చంద్రబాబు ఎప్పటికైనా కడిగిన ముత్యమేననీ అన్నారు.

**జగన్ కేసులపై గౌరవ జడ్జీలే ఆశ్చర్యం వ్యక్తం చేశారు**

జగన్మోహన్రెడ్డి 43 వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారనీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆల్తాబ్ ఆలం ప్రశ్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన వారిని శిక్షించకపోతే మొత్తం సమాజం నష్టపోతుందనీ, హత్యలు, ఆవేశకావేశాలు జరుగవచ్చని హెచ్చరించారు. ఇటువంటి కేసులను నాసర్వీస్ లో చూడలేదనీ మాజీ సిబిఐ డెరెక్టర్ వ్యాఖ్యానించారంటే జగన్మోహన్రెడ్డి చేసిన ఆర్థిక నేరాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనీ అన్నారు. కనుక ఇంతటి జగన్ లాంటి ఆర్థిక నేరగాళ్లను ఉపేక్షించడం సబబు కాదనీ, ప్రజలు ఒక్క అవకామిచ్చినందుకే ఇన్ని వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి, వ్యవస్థలను సొంత ప్రయోజనాలకు వాడుకొని నిర్వీర్యం చేసిన జగన్రెడ్డి రాబోయే 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి సాగనంపాలనీ పిలుపునిచ్చారు.

## ముస్లిం - మైనారిటీల ద్రోహి జగన్ రెడ్డి

- నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి





**డోన్ (చైతన్యరథం):** పట్టణంలో సాయి ఫంక్షన్ హాల్ నందు డోన్ నియోజకవర్గ "ముస్లిం-మైనారిటీ" ఆత్మీయ సమావేశం కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వహీద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎండీ.అహ్మద్ షరీఫ్/ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్‌తో డోన్ నియోజక వర్గ టిడిపి మైనారిటీ సోదరులతో కలసి ముస్లిం - మైనారిటీ ఆత్మీయ సమావే శం కార్యక్రమం నిర్వహించ డమైనది అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లిం - మైనార్టీ కొరకు దుల్హన పథకం, రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, మైనారిటీ కార్పోరేషన్, విదేశీ విద్య, షాదిఖాన ఏర్పాటు ఇలా ఎన్నో పథకాలు ముస్లిం - మైనారిటీ అభ్యున్నతికి టీడీపీ పాటు పడిందని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా మైనారిటీలపై ప్రతి చోటా దాడులు జరుగుతన్నాయని. రెండు సంవత్సరాల కిందట నంద్యా లలో అబ్దుల్ సలాం వేధింపులకు గురై కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. వచ్చే ఎన్నిక ల్లో అప్పులమంత్రి బుగ్గన ను ఇంటికి పంపడానికి ముస్లిం మైనారిటీ సోదరులందరూ నన్ను ఆశీర్వదించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఆలంకొండ నభి , అల్లాబకాష్ , నజీర్, అడ్వకేట్ హారు న్, మాజీ ఎంపీటీసీ జాకీర్ , మైనారిటీ కమిటీ నాయ కులు ఎం.ఎస్.వలి , నంద్యాల జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా, నంద్యాల జిల్లా టీడీపీ టీఎన్‌టీ యూసీ అధ్యక్షులు అజీజ్, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫి,మాజీ ఎంపీటీసీ సలాం, ఫయాజ్, పట్టణ మైనారిటీ కమిటీ అధ్యక్షులు మస్తాన్, మైనారిటీ కమిటి ఉపాధ్యక్షులు అన్వర్ బాషా,ముల్లా, జనసేనా బ్రహ్మం ,పట్టణ మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా, జాబర్, రహిమాన్, సయ్యద్ , సర్దార్ పాష, డోన్ నియోజకవర్గ టిడిపి ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్ పీరా, చంద్ బాష , డిష్ వలి , హుసేన్ పీరా, జనసేనా లాల్, షెబ్బీర్, డోన్ నియోజక వర్గ ముస్లీం - మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి



**జమ్మలమడుగు (చైతన్యరథం):** అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదని భూపేష్ సుబ్బరామిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఎర్రగుంట్ల మండలం కలమల్ల పంచాయతీలోని ఆర్టీపీపీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి ఆర్టిపిపి యూనియన్ నాయకులు శాలువాలు కప్పి గజ మాలలు వేసి బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక యూనియన్ నాయకులు, యువకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి బాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంచుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని దాని ద్వారా ఎంతోమంది ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొంది సంతోషంగా జీవనం గడిపే తరుణంలో 2019 ఎన్నికలకు ప్రచారంలో భాగంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధకరిస్తామని, 70 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ఒక్క స్థానికునికి మరియు ఉద్యోగస్తునికి న్యాయం చేయకపోగా ఈ థర్మల్ ప్రాజెక్టును ప్రైవేటీకరం చేసి కక్ష సాధింపు చర్యలకు ప్రయత్నిస్తున్నారన్నారు. స్థానిక నాయకులు సైతం ఆర్టీపి ద్వారా సొంత అదాయం పెంచుకోవడానికి ఇచ్చిన ప్రాధాన్యత ఉద్యోగస్తుల సమస్యల పరిష్కరించడానికి దృష్టి సారించకపోవడం చాలా బాధాకరము సిగ్గుచేటు అన్నారు. రానున్న 2024 ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని, జమ్మలమడుగులో తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ఆర్‌టీపీపీ సమస్యల పైన చంద్రబాబు తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# అయోధ్య రామమందిర ప్రతిష్టను రాష్ట్రపతి నిర్వహించాలి : ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్



**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మరోసారి బీజేపీపై మండిపడ్డారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం తన తండ్రి బాలాసాహెబ్ ఠాక్రే కల అని అన్నారు. ప్రాణ ప్రతిష్ఠాపన కార్యాక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించాలన్న తన తండ్రి బాలాసాహెబ్ కల నెరవేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను రాముడి భక్తుడితోపాటు దేశ భక్తుడినని తెలిపారు. అయితే అంధ భక్తుడ్ని కాదన్నారు. కాగా, గుజరాత్‌లో సోమనాథ్ ఆలయం పునరుద్ధరణ కార్యక్రమం దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా జరిగిందని ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు.

'ఇది (అయోధ్యలో రామ మందిరం) జాతీయ గర్వకారణం, దేశ ఆత్మగౌరవానికి సంబంధించినది. ప్రతిష్టాపన కార్యక్రమాన్ని రాష్ట్రపతి ముర్ము నిర్వహించాలి' అని అన్నారు. అలాగే విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన గురించి శంకరాచార్యులతో చర్చించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు జనవరి 22న తమ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి నాసిక్‌లోని చారిత్రాక కాలారం ఆలయాన్ని సందర్శిస్తామని ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. అక్కడ గోదావరి నది ఒడ్డున మహా హారతి నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 1992 నాటి కర సేవలో పాల్గొన్న శివ సైనికులను సత్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానం పంపినట్లు వెల్లడించారు. కాగా, ఆ తర్వాత రోజు నాసిక్‌లో శివసేన (యూటీబీ) సమావేశం జరుగుతుందని ఆ పార్టీ తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఉద్ధవ్ ఠాక్రే ప్రసంగిస్తారని పేర్కొంది.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు నాలుగోసారి ఈడీ సమన్లు



**ఢిల్లీ:** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ మద్యం కేసులో మనీలాండ రింగ్‌కు సంబంధించి ఈ నెల 18న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. కేజ్రీవాల్‌కు ఇప్పటికే మూడుసార్లు సమన్లు జారీ చేసినా హాజరుకాలేదు. దీంతో తమ ఎదుట హాజరు కావాలని దర్యాప్తు సంస్థ నాలుగోసారి ఆదేశాలు జారీ చేసింది. జనవరి 3న మూడోసారి సమన్లు జారీ చేయగా... వీటిని అక్రమమని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

'ఆ సమన్లు చట్టవిరుద్ధమైనవి. రాజకీయ ప్రేరేపితమైనవి. భాజపా సూచన మేరకే వాటిని పంపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నన్ను దూరం చేసేందుకు వీటిని జారీ చేశారు. తక్షణమే సమన్లను ఉపసంహరించుకోవాలి" అని డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమి కన్వీనర్ పదవిని తిరస్కరించిన నితీశ్‌కుమార్



**న్యూఢిల్లీ:** బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధ్యక్షుడు నితీశ్‌కుమార్ ఇండియా కూటమి కన్వీనర్ పదవిని తిరస్కరించినట్టు తెలుస్తున్నది. శనివారం ఉదయం వర్చువల్ విధానంలో మొదలైన ఇండియా కూటమి సమావేశంలో కూటమి కన్వీనర్ పదవి చేపట్టేందుకు నితీశ్ విముఖత వ్యక్తంచేసినట్టు సమాచారం. కూటమిలో పెద్ద పార్టీ అయిన కాంగ్రె స్ నుంచే ఒకరికి ఆ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటు ందని నితీశ్ అభిప్రాయపడినట్టు విశ్వస నీయ వర్గాల ద్వారా తెలిసింది. లోకసభ ఎన్నికల్లో ఏయే రాష్ట్రాల్లో ఏయే పార్టీ ఎన్నెన్ని స్థానాల్లో పోటీ చేయాలనే విషయాన్ని చర్చించేందుకు ఇవాళ ఇండియా కూటమి వర్చువల్ విధానంలో సమావేశమైంది. సమావేశం అనంతరం ఎక్కడ ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేస్తారనే విషయంలో స్పష్టత రానుంది. కాగా, ఇవాళ్టి కూటమి సమావేశానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మాయావతి దుమ్మా కొట్టారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ నేతృత్వంలోని ఎస్పీ, కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపించడంలేదు.

ఇదిలావుంటే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఆప్‌కు వరుసగా 4, 7 స్థానాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. కానీ ఆప్ మాత్రం ఆ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న తమకే ఎక్కువ ఎంపీ స్థానాలు కావాలని పట్టుబడుతోంది. అంతేగాక గోవా, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో కూడా తాము పోటీ చేస్తామంటోంది. ఈ క్రమంలో ఈ ఐదు రాష్ట్రాల్లో కూడా ఇండియా కూటమి పార్టీల్లో సీట్ల సర్దుబాటు అంత సులువు కాదని అర్థమవుతోంది. కాగా, నితీశ్ కుమార్ కన్వీనర్ పదవిపై ఆసక్తి కనబర్చక పోవడంతో కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేకు ఆ పదవిని కట్టబెట్టే ఛాన్స్ ఉందని విశ్వసనీయ సమాచారం.

# కాల్వలో దొరిన మోడల్ దివ్య పహుజా మృతదేహం



**న్యూఢిల్లీ:** మాజీ మోడల్ దివ్య పహుజా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. హర్యానాలోని ఓ కాలువలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. కొన్ని రోజుల క్రితం గురుగ్రామ్ హోటల్‌లో ఇద్దరు వ్యక్తులు ఆమెను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. హోటల్ ఓనర్ అభిజిత్ సింగ్, ప్రకాశ్, ఇంద్రజ్ ఆ హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఆ ముగ్గుర్నీ గురుగ్రామ్ పోలీసులు అరెస్టు చేశారు. సిటీ హోటల్ నుంచి దివ్య పహుజా మృతదేహాన్ని తీసుకువెళ్తున్న దృశ్యాలు సీసీటీవీకి చిక్కాయి. ఆ విజువల్స్ ఆధారంగానే నిందితుల్ని అరెస్టు చేశారు. గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ గర్ల్‌ఫ్రెండే దివ్య పహుజా. ముంబైలో జరిగిన వివాదాస్పద ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ సందీప్ హత్యకు గురయ్యాడు. అయితే ఆ కేసులో అరెస్టు అయిన మోడల్ దివ్య సుమారు ఆరేళ్ల 11 నెలల పాటు జైలుశిక్షను అనుభవించింది. ఆమె గత ఏడాది జూన్‌లో జైలు నుంచి రిలీజైంది. అరెస్టు అయిన సమయంలో పహుజా వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే. మోడల్ దివ్య పహుజా మర్డర్ కేసులో బల్‌రాజ్, రవి బంగాను అరెస్టు చేసినట్లు గురుగ్రామ్ ఏసీపీ తెలిపారు. గురుగ్రామ్ నుంచి బెంగాల్‌కు వాళ్లు తప్పించుకున్నట్లు చెప్పారు. అయితే ఎందుకు మోడల్ దివ్యను హత్య చేశారో ఇంకా తెలియలేదు.

దివ్యను హత్య చేసిన తర్వాత పంజాబ్‌లోని భాక్రా కెనాల్‌లో పడేశారు. అయితే ఆ మృతదేహం హర్యానాకు కొట్టుకువచ్చింది. అటాప్సీ కోసం మృతదేహన్ని పంపినట్లు పోలీసులు వెల్లడించారు. జనవరి 2వ తేదీన హోటల్‌లో దివ్యను హత్య చేశారు. దివ్య మృతదేహాన్ని లాక్కెళ్లి కారులో ఎక్కించిన సీసీటీవీ విజువల్స్ దొరికాయి. 27 ఏళ్ల దివ్య పహుజాను అయిదు మంది ఆగంతకులు హోటల్‌కు తీసుకువెళ్లారు. అయితే తన వద్ద ఉన్న అసభ్యకర చిత్రాలతో హోటల్ ఓనర్‌ను దివ్య బెదిరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. మోడల్ దివ్య తలలో షూట్ చేశారు.

# జమ్ము, హిమాచల్ రాష్ట్రాలను వణికించిన భూకంపాలు



**ఢిల్లీ:** రెండు రాష్ట్రాలను భూకంపాలు వణికించాయి. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్‌లో శనివారం మధ్యాహ్నం భూకంపాలు సంభవించాయి. శనివారం మధ్యాహ్నం 1.16 గంటల సమయంలో హిమాచల్‌ప్రదేశ్ చంబాలో రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. భూమికి తొమ్మిది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. అయితే, భూకంపం కారణంగా ఎలాంటి నష్టం జరుగలేదని అధికార వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు.

అలాగే, మధ్యాహ్నం 1.55 గంటల సమయంలో జమ్మూ కశ్మీర్‌లోని కిష్టావర్‌లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో ప్రకంపనలు రాగా.. భూమికి 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌లో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ప్రకంపనల ధాటికి దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ప్రకంపనలు వచ్చిన విషయం తెలిసిందే. భూకంపాలకు ప్రధాన కారణం భూమిలోపల ప్లేట్లు ఢీకొట్టడమే కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు పట్టున్నారు. భూమిలోపల ఏడు పలకలు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ ప్లేట్లు ఏదో ఒక ప్రదేశంలో ఢీకొట్టుకుంటాయి. అక్కడ ఫాల్ట్‌లైన్ జోన్ ఏర్పడుతుంది. అక్కడ ఒత్తిడి పెరిగి.. ప్లేట్స్ విరిగిపోతాయి. దాంతో ఏర్పడిన శక్తి బయటకు వచ్చేందుకు మార్గం ఏర్పరచుకుంటుంది. దాంతోనే భూమి కంపిస్తుంది. దీన్నే భూకంపంగా పిలుస్తామని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా రిక్టర్ స్కేల్‌పై 8వేల భూకంపాలు రిక్టర్ స్కేల్‌పై 2 తీవ్రతతో వస్తుంటాయని నిపుణులు పేర్కొన్నారు. 4.0 నుంచి 4.9 తీవ్రతతో వచ్చే భూ ప్రకంపనలు ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 6200 వరకు వస్తుంటాయని నిపుణులు పేర్కొన్నారు. వీటితో తక్కువ నష్టం వాటిల్లుతుందన్నారు.

# త్వరలో ఇథనాల్ బంకులు




**ఢిల్లీ:** వాహనదారులకు కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ శుభవార్త చెప్పారు. టాప్ రిఫైనరీ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దేశవ్యాప్తంగా 300 ఇథనాల్ ఫ్యుయల్ స్టేషన్‌లను నెలకొల్పనున్నదని తెలిపారు. ఇథనాల్ బంకులను తెరవాలన్న తన డిమాండ్‌కు పెట్రోలియం మంత్రి అంగీకరించారని పేర్కొన్నారు. పుణేలో జరిగిన కాన్ఫరెన్స్‌లో గడ్కరీ చెప్పారు. చమురు దిగుమతిలో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దిగుమతిదారుగా ఉందన్నారు. 2070 నాటికి జీరో కార్బన్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ఇంతకు ముందు కేంద్రమంత్రి గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో మాట్లాడుతూ.. 'క్విట్ ఇండియా' ఉద్యమం మాదిరిగానే భారత్ నుంచి పెట్రోల్, డీజిల్‌ను తరిమికొట్టే మిషన్‌లో తానున్నానని తెలిపారు. వాయు కాలుష్యాన్ని నిరోధించేందుకు.. దిగుమతి చేసుకునే ముడి చమురుపై భారత్ ఆధారపడడాన్ని తగ్గించేందుకు స్వచ్ఛమైన, ప్రత్యామ్నాయ ఇంధనాల ఉత్పత్తి, వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడానికి హైడ్రోజన్, ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధన కార్లలో ప్రయాణిస్తానన్నారు. బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి మనం 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ప్రారంభించినట్లు.. అదేవిధంగా దేశం నుంచి పెట్రోల్ డీజిల్‌ను తరిమివేద్దామన్నారు. దేశం వాయుకాలుష్య సమస్యను ఎదుర్కొంటోందని, ఇందులో రవాణారంగం నుంచే 40శాతం వాటా ఉందన్నారు

# బహుళ అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం..

**ముంబై :** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని దొంబివాలీ సమీపంలోగల ఖోని పలావాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఇటీవలే నిర్మాణం పూర్తిచేసుకున్న ఓ బహుళ అంతస్తుల భవనంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో అగ్నిమాపక సిబ్బందితో కలిసి పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు.

అగ్నిమాపక సిబ్బంది పని పూర్తిచేసే సమయానికి మంటలు 18వ అంతస్తు వరకు వ్యాపించాయి. రెస్క్యూ టీమ్స్ భవనంలో ఉన్న వారిని హుటాహుటిన కిందకు తీసుకురావడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభించలేదు. భవనం ఇటీవలే పూర్తి కావడంతో కేవలం కింది మూడు ఫ్లోర్లలో మాత్రం కటుంబాలు నివాసం ఉంటున్నాయి. పై ఫ్లోర్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి.



## బంగ్లాదేశ్‌లో ఇండిగో ఎమర్జెన్సీ ల్యాండిగ్



శనివారం ఉదయం ముంబై నుంచి గౌహతి వెళ్తున్న ఇండిగో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. దేశం వెలుపల బంగ్లాదేశ్లో ల్యాండింగ్ జరిగింది. భారత విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయిందన్న వార్త అందిన వెంటనే ఢాకా విమానాశ్రయ అధికారులు భయాందోళనకు గురయ్యారు. ల్యాండింగ్ హడావిడిగా జరిగింది. దీని తరువాత దట్టమైన పొగమంచు కారణంగా విమానం గౌహతి విమానాశ్రయంలో ల్యాండ్ కాలేకపోయిందని, అందుకే విమానాన్ని అస్సాం నుండి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఢాకాకు మళ్లించారని దర్యాప్తులో తేలింది. విమానంతో పాటు ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారు.

ముంబై యూత్ కాంగ్రెస్ మాజీ చీఫ్ సూరజ్ సింగ్ ఠాకూర్ ఈ విషయాన్ని తన ఎక్స్ హ్యాండిల్లో పోస్ట్ చేయడం ద్వారా సమాచారం ఇచ్చారు. ముంబై నుంచి గౌహతి వెళ్లినట్లు రాశారు. ఆయన ఇంఫాల్లో కాంగ్రెస్ భారత్ జోడో యాత్రకు హాజరయ్యేందుకు వెళుతుండగా, విమానం అకస్మాత్తుగా దారి మళ్లించబడింది. విమాన సిబ్బందిని విచారించగా వాతావరణం చాలా దారుణంగా ఉందని తెలిసింది. అక్కడ దట్టమైన పొగమంచు ఉండడంతో సిబ్బంది ఎలాంటి రిస్క్ తీసుకోకూడదన్నారు. కంపెనీ, విమానాశ్రయ అధికారులతో మాట్లాడి విమానాన్ని దారి మళ్లించారని పేర్కొన్నారు.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న ఉద్యోగాల కోత

### అమెజాన్‌లో ఐదు శాతం, సిటీ గ్రూపులో 20 వేల మందికి ఉద్వాసన




వాషింగ్టన్: కొత్త ఏడాదిలోనూ టెక్ రంగాల్లో ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. దాదాపు 5శాతం మంది ఉద్యోగులను తొలగించేందుకు దిగ్గజ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ యాజమాన్యంలోని ఆన్‌లైన్ ఆడియోబుక్ అండ్ పాడ్‌కాస్ట్ సర్వీస్ 'ఆడిబుల్' సిద్ధమైంది. ఈ మేరకు పలువురు ఉద్యోగస్తులకు గురువారం సందేశాలు అందాయి. గత వారం వ్యవధిలో అమెజాన్‌లో మూడో విడత ఉద్యోగాల కోత జరుగడం గమనార్హం. కంపెనీ సవాళ్లను ఎదుర్కొంటున్నదని ఉద్యోగులకు పంపిన మెమోలో ఆడిబుల్ సీఈవో బాబ్ కారిగాన్ పేర్కొన్నారు. తాజా కోత ప్రభావం ఎంత మందిపై పడుతుందనే దానిపై స్పందించేందుకు కంపెనీ అధికార ప్రతినిధి ఒకరు నిరాకరించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో, ఎంజీఎం స్టూడియోస్ యూనిట్‌లో ఇప్పటికే ఉద్యోగాల కోతను ప్రకటించారు. దీని ద్వారా వందలాది మంది తమ ఉద్యోగాలు కోల్పోనున్నారు. అంతముందు ఖర్చు తగ్గించుకొనేందుకు, ఆదాయం పెంచుకొనేందుకు 500 మందిని పైగా తొలగిస్తున్నట్టు అమెజాన్‌కు చెందిన ట్రీమింగ్ ప్లాట్‌ఫాం ట్విట్చ్ పేర్కొన్నది.

### సిటీ గ్రూపులో 20 వేల మంది తొలగింపు

సిటీ గ్రూప్ భారీగా ఉద్యోగులను తొలగించనున్నది. వచ్చే రెండేండ్లలో 20 వేల మందికి ఉద్వాసన పలుకనున్నది. సంస్థ పునర్వ్యవస్థీకరణ, షేర్‌హోల్డర్లకు రిటర్న్ ఇవ్వాలన్న లక్ష్యంతో తాజా చర్యలు చేపట్టింది. నాలుగో త్రైమాసికం ఫలితాల్లో భారీ నష్టాలు చవిచూసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. 2022నాటికి సంస్థలో 2,40,000 మంది ఉద్యోగులు ఉండగా, 2026నాటికి ఈ సంఖ్యను 1,80,000కు కుదించనున్నారు.

### శీతాకాల తుఫాన్ ప్రభావం..

## అమెరికాలో 2వేల విమానాల రద్దు!

అమెరికాను శీతాకాల పెను తుపాను భయపెడుతోంది. మిడ్వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 2,400 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో 2000 సర్వీసులను రద్దు చేసినట్లు అక్కడి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ పేర్కొంది. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణీకులు పడిగాపులు కాస్తున్నారు. షికాగోలోని ఓ-హరే అంతర్జాతీయ విమానాశ్రయంలో 40 శాతం విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షికాగో మిడ్వే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో 60 శాతం ఇన్ బౌండ్, ఔట్ బౌండ్ విమానసేవలు తాత్కాలికంగా నిలిచి పోయాయి. ఈ తుపాను ప్రభావం డెన్వర్, మిలావ్‌కీ మిచెల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపైనా ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.

తుపాను ప్రభావంతో అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలుల తీవ్రత వల్ల దాదాపు 150 మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు తెలిపారు. గ్రేట్ లేక్స్ ప్రాంతం (లేక్ సుపీరియర్, లేక్ మిచిగాన్, లేక్ హురాన్, లేక్ ఎరియే, లేక్ ఒంటారియో)లో దాదాపు 2,50,000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. ఇల్లినాయ్‌లోనూ ఇదే పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయానికే తుపాను షికాగో నగరంలోకి ప్రవేశించింది. దీని



కారణంగా కొన్ని ప్రాంతాల్లో అర అడుగు మేర మంచు పేరుకుపోయింది.

అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను విరుచుకుపడే అవకాశం ఉండగా.. దక్షిణాన సుడిగాలులు(టోర్నడోలు) విజృంభిస్తాయని వాతావరణ శాఖ ఇదివరకే హెచ్చరించింది. ఈ వారం ప్రారంభంలో పెను తుపాను వల్ల అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి లక్షల సంఖ్యలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఆ చేదు అనుభవాన్ని మరచిపోకముందే మరో తుపాను భయాందోళనలకు గురి చేస్తోంది.

## యెమెన్‌పై క్షిపణుల వాన



హౌతీ రెబల్స్ లక్ష్యంగా అమెరికా చేపట్టిన ప్రతీకార దాడులు ఉధృతమవుతున్నాయి. శనివారం సైతం యెమెన్‌లోని హౌతీల కేంద్రంపై అగ్రరాజ్యం క్షిపణులు వర్షం కురిపించింది. ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలతో పశ్చిమాసియా ఒకవిధంగా అట్టుడుకుతోంది. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై క్షిపణులు, డ్రోన్లతో హౌతీ రెబల్స్ విరుచుకు పడటంతే -అమెరికా ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. క్షిపణులతో దాడులతో రాజధాని సనాలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లోని యెమెన్ తీర ప్రాంతాల వైపు రావొద్దని అమెరికా జెండాలతో ఉన్న వాణిజ్య నౌకలను శుక్రవారం రాత్రి యూఎస్ నేవీ హెచ్చరించింది. మరో 72 గంటలపాటు ఆ మార్గంలో వెళ్లొద్దన్నది యూఎస్ నేవీ హెచ్చరిక సారాంశయ. ఆ కొద్ది గంటలకే యెమెన్‌లోని హౌతీ కేంద్రంపై క్షిపణి దాడీ జరిగింది. 'హౌతీలు మరిన్ని భీకర దాడులు ఎదుర్కోక తప్పదు' అని తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు ఇప్పుడప్పుడే తగ్గవనడానికి ఇదొక సంకేతంగా చూడొచ్చు.

శుక్రవారం తెల్లవారుజామున యెమెన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా, బ్రిటన్ సైన్యాలు ప్రతీకార దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సాయుధ ముఠాకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణుల వర్షం కురిపించాయి. రాజధాని సనా సహా 28 ప్రాంతాల్లో 70కి పైగా లక్ష్యాలను ధ్వంసం చేశాయి. ఈ ఉద్రిక్తతలు ఆందోళనలకు దారితీశాయి. అమెరికా, యూకే దాడులను వ్యతిరేకిస్తూ సనా ప్రాంతంలో హౌతీ మద్దతుదారులు నిరసన చేపట్టారు.

దాడులకు అమెరికా, బ్రిటన్ మూల్యం చెల్లించుకోక తప్పదని హౌతీ నేతలూ హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌కు సంబంధించిన నౌకలపై దాడులు ఏమాత్రం ఆగబోవని హౌతీ మంత్రి హుస్సేన్ అల్ ఎజ్జి సైతం ప్రకటించారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి ఎర్ర సముద్రంలోని ఓ నౌకపై హౌతీ రెబల్స్ క్షిపణి దాడికి పాల్పడ్డారు. అది గురితప్పి వాణిజ్య నౌకకు 500 మీటర్ల దూరంలో పడినట్లు సమాచారం.

## తైవాన్‌లో అధికార పార్టీ అభ్యర్థి లై చింగ్-తే విజయం



తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ సత్తా చాటింది. డీపీపీ తరపున బరిలోకి దిగిన లాయ్ చింగ్ తె విజయం సాధించారు. ప్రతిపక్షాలు ఓటమిని అంగీకరించినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది. అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తున్నారు..

ఈ ఎన్నికల్లో తైవాన్‌లోని అధికార చైనా వ్యతిరేక పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో బంపర్ విజయాన్ని నమోదు చేసింది. నివేదిక ప్రకారం, తైవాన్ ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ లై చింగ్ టె అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించారు. దీంతో చైనాలో భయాందోళన నెలకొంది. అధికార డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న వైస్ ప్రెసిడెంట్ లై చింగ్-టే, పదవీవిరమణ చేసిన అధ్యక్షుడు తాయ్ ఇంగ్-వెన్‌పై పోటీ చేశారు.

అయితే చైనా లై చింగ్ టెను ప్రమాదకరమైన వేర్పాటువాదిగా పరిగణిస్తుది. అతనిపై చైనా సార్లు బహిరంగంగానే విమర్శలు కూడా చేసింది. వివాదాస్పద అంశాలపై చర్చల కోసం లై చింగ్ తెహ్ పదే పదే చేసిన పిలుపులను కూడా చైనా తిరస్కరించింది. తైవాన్ జలసంధిలో శాంతిని కాపాడేందుకు, ద్వీపం యొక్క భద్రతను ప్రోత్సహించడానికి తాను కట్టుబడి ఉన్నానని లై చెప్పారు. యుద్ధం, శాంతి మధ్య ఎంపికగా చైనా రూపొందించిన ఎన్నికల్లో తైవాన్ అధికార పార్టీ అధ్యక్ష అభ్యర్థి లై చింగ్-తే శనివారం విజయం సాధించారు.

తైవాన్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ కోమింటాంగ్ అభ్యర్థి హౌ యు-ఇహ్ ఈ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తైవాన్ ప్రత్యేక గుర్తింపును సమర్థిస్తున్న లై డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. లై చింగ్ తెహ్ పార్టీ చైనా యొక్క ప్రాదేశిక వాదనలను తిరస్కరించింది. తైవాన్ యొక్క ప్రస్తుత ఎన్నికల విధానంలో వరుసగా మూడోసారి పార్టీ అధికారంలోకి వచ్చింది.అయితే ఎట్టకేలకు ఆయన డిమాండ్‌ను ఓటర్లు నెరవేర్చారు.

చైనాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. తైవాన్‌లో అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ద్వీప దేశం తమ భూభాగమేనంటూ డ్రాగన్ కొన్నేళ్లుగా వాదిస్తున్న విషయం తెలిసిందే. తరచూ ద్వీపం చుట్టూ చైనా యుద్ధ విన్యాసాలు చేపడుతోంది. ఈ మధ్యే దీన్ని విలీనం చేసుకునేందుకు ప్రణాళికను కూడా ఆవిష్కరించింది. మరోవైపు.. తైవాన్ ప్రస్తుత అధ్యక్షురాలు సాయ్ ఇంగ్-వెన్, ఉపాధ్యక్షుడు లాయ్ చింగ్లు తైవాన్‌పై బీజింగ్ సార్వభౌమాధికార వాదనలను వ్యతిరేకిస్తున్నారు.


తెలుగుదేశం-జనసేన పార్టీల ఆధ్వర్యంలో
భోగి సంకల్పం
TEAM YELLOW
కీడు తొలగాలి
ఏపీ వెలగాలి
తేదీ :
జనవరి 14,
2024
ఏపీకి పట్టిన కీడు తొలగాలని కోరుకుంటూ...
రాష్ట్ర సమస్యల ఫొటోలను, పత్రాలను,
ప్లకార్డులను భోగిమంటల్లో వేయండి.
ఆ వీడియోలను, సెల్ఫీలను
మీ సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయండి
రండి! భోగి సంకల్పాన్ని విజయవంతం చేయండి